## కోగంటి కమల

# అందని ప్రేమ

సాయం సమయం.

సూర్యుడు పూర్తిగా పశ్చిమాద్రికి కృంగి పోయ్యాడు. వల్చటి సంజె వెలుగు జగత్తంతా నర్తిస్తోంది. చల్లటి పిల్లగాలులు తిరిగి వాతావరణాన్ని ఆహ్లాదకరంగా వుంచి.

అది ఒక కాలనీ ఏరియా. మధ్య నిలువెత్తు వాటర్ ట్యాంక్...

సరిగ్గా.... ఆ సాయం సమయంలో ఆ వాటర్ ట్యాంకి దగ్గర వచ్చి ఆగింది ఒక ఆటో.

"మోహన్" హుందాగా ఆటోలోంచి దిగి 'ఫేర్' చెల్లించాడు. కొద్దిగా వంగి అడిగాడు.

"మీరు చెప్పిన కాలనీ ఇదేగా?"

"ఇదే సార్"

"అబ్బే ఏంలేదు! నాకు ఈ సిటీ కొద్దిగా కొత్త అందుకని..."

"ఫరవాలేదుసార్. రోజూ తిరిగే వాళ్ళం మాకు కొత్తకాదుగా!" చిన్నగా నవ్వి ఇంజన్ స్టార్ట్ చేశాడు. మరునిమిషం ఆటో వెళ్ళిపోయింది.

మోహన్ తేలిగ్గా వూపిరి తీసుకుని చుట్టూ కలయచూస్తూ రెండు అడుగులు ముందుకి వేశాడు.

రాస్తాకి అటూ–ఇటూ చక్కని అధునాతనమైన బిల్డింగులు బాగా పోష్ ఏరియా అనిపించేలాగ వుంది కాలనీ,

జేబులోంచి పర్స్ తీసి మళ్ళీ ఒకసారి అడ్రస్ కాగితం చూసుకున్నాడు.

"నియర్ వాటర్ ట్యాంక్, క్వార్టరు నెం. పందొమ్మిది."

మోహన్ మనసు వుత్సాహంతో వురకలేసింది.

సన్నగా సినిమాపాట "హమ్" చేస్తూ చుట్టూ కలయచూశాడు.

ట్యాంక్ కింద కొంత మంది పిల్లలు ఆడుకొంటూ కనిపించారు.

నెమ్మదిగా అటువైపు వెళ్ళి..."ఇదిగో! పందొమ్మిదవ నెంబరి క్వార్టరు ఎక్కడ?" అని అడిగాడు.

"అదేనండి లెఫ్ట్ వైపున వుంది... లేత పసుపురంగు బిల్డింగ్ చుట్టూ మాధవీలతో అల్లుకుంది ..అదీ"

"థాంక్స్. సరేగాని...అది....ప్రముఖ రచయిత్రి అచల గారిల్లేనా?" సందేహ నివృత్తిగా అడిగాడు.

"అవునండి"

"థాంక్స్"

మోహన్ వుత్సాహంగా పర్సు జేబులో పెట్టుకుని అటువైపు నడిచాడు.

అవటానికి పెద్ద సిటీ అయినా కాలనీ ఏరియా కావటంచేత ఇల్లు సులభంగానే దొరికింది.

మోహన్‌కి చాలా ఆనందంగా వుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత తనకెంతో ప్రియమైన అభిమాన రచయిత్రిని చూడబోతున్నాడు. ఆమె స్టైల్, వే ఆఫ్ రైటింగ్, తీసుకునే సబ్జెక్ట్, ప్రెజెంటేషన్ అన్నీ.... మోహన్ని ఎంతగానో ఆకర్షించాయ్. ఆమె గ్లామర్‌కమ్ వర్త్ వున్న రచయిత్రి కాగా బాక్సాఫీసు రైటర్. రెండు పదుల లేతవయసులోనే ఎంతో పేరు సంపాదించుకుంది.

మోహన్‌కి దాదాపు రెండున్నర సంవత్సరాలుగ ఆమెతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి. ఆమె రచనలు తరచు అన్ని పత్రికల్లోనూ వస్తూ వుంటాయి. కాని... ఎప్పుడూగాని ఫొటో ప్రచురించరు. ఆమెకి అలాంటి "ప్రోపగాండా" అంతగా ఇష్టం వుండదట. పైగా ఆమె "కుమారి". ఒకటి రెండుసార్లు కాబోలు...అదీ చాలా అరుదుగా స్త్రీల ప్రత్యేక సంచికల్లో ఆమె ఫొటో పరిచయం చేశారు. కళ్ళజోడు పెట్టుకుని చక్కటి హెయిర్ డ్రెస్‌లో స్టైలుగా అచ్చం రచయిత్రిలా చాలా చక్కగా వుంది. దాంతో మోహన్ అభిమానం రెట్టింపు అయ్యింది.

ఆమె రచయిత్రి.

తను అభిమాన పాఠకుడు.


నిజానికి తనది ఒక విధంగా అర్థంలేని వ్యామోహం. పిచ్చి ప్రేమ ఆమె రచనలు చదివి ఆ గ్లామరుతో ఆమె కోసం వెర్రిగా తపనపడుతున్నాడు. ఆమె తన స్వంతం కావాలి, తన కౌగిలిలోకి రావాలి అని దురాశ పడుతున్నాడు అర్థంలేని నాగరికతా వ్యామోహం తనని "మంచుతెరలా" కప్పేసిందని తెలుసు.

> ఆమె .. కుమారి ఇరవై రెండు సంవత్సరాల చక్కటి రచయిత్రి తన అభిమాన రచయిత్రి ఇరవై ఆరు సంవత్సరాల ఉన్నత ప్రభుత్వోద్యోగి తను. ఆమె ఒప్పుకుంటే ఆమెతో జీవితాన్ని శాశ్వతంగా ముడి పెట్టుకోవాలి అని ఆశపడుతున్నాడు తన ఉత్తరాలకి రెస్పాన్సు లభిస్తోంది

అయినా అందులోంచి బయటపడలేకపోతున్నాడు. తన చదువు, ఉద్యోగం హోదా అన్నీ పక్కకి పెట్టి మామూలు మగవాడిలా వెర్రిగా ఆమెకోసం ఇంత దూరం ఇలా వచ్చాడు. ఒక విధంగా ఇది తన బలహీనత. నిజంగా "ప్రేమ" ఇంత బలమైనదా: ఏమో.. కావచ్చు!

తను ఉద్యోగరీత్యా "పూనా"లో వుంటాడు. ఎప్పుడైనా ఇలా అరుదుగా ఆంధ్రాకి వస్తాడు. ఈసారి అలాగే ఆఫీసు పనిమీద వచ్చాడు. కాని...బొంబే నుంచి హైద్రాబాదుకి రావటం మాత్రం కేవలం ఆమె కోసమే!

....ఆమె....కుమారి. ఇరవై రెండు సంవత్సరాల చక్కటి రచయిత్రి. తన అభిమాన రచయిత్రి. ఇరవై ఆరు సంవత్సరాల ఉన్నత ప్రభుత్వోద్యోగి తను. ఆమె ఒప్పుకుంటే ఆమెతో జీవితాన్ని శాశ్వతంగా ముడిపెట్టుకోవాలి అని ఆశపడుతున్నాడు. తన ఉత్తరాలకి ఆమె నుంచి మంచి రెస్పాన్సు లభిస్తోంది.




ఈ పరిస్థితిలో తను ఆశపడటంలో తప్పులేదు. కాని....కాంతికీ అసలు ఆమె మనసు ఏమిటో? ఇంతవరకూ పెళ్ళి ఎందుకు చేసుకోలేదూ....ఆశయాలకి దగ్గరగా వుండే మనిషి దొరికలేదా? లేక గతంలో ఏదయినా "లవ్ఎఫైర్" ఫెయిల్ అయ్యిందా, కారణం ఏమిటి?....

తనకి ఎన్నో సందేహాలు. కాని ఇవన్నీ ఉత్తరాలలో ఎలా అడగ్గలడు, రచనల గురించి అయితే ఎంతైనా రాసుకోవచ్చు. కాని వ్యక్తిగతం....

"అదే సార్ర్...."

ఆలోచనలతో కొట్టుకొనిపోతున్న మోహన్ కాళ్ళకి సంకెళ్ళు పడినట్లు చప్పున ఆగిపోయి వెనక్కి తిరిగి చూశాడు.

ట్యాంక్ దగ్గర పిల్లలు చేతులు వూపుతూ అదే ఇల్లు అని సైగలు చేస్తున్నారు.

మోహన్‌కి నవ్వు వచ్చింది.

కృతజ్ఞతగా తిరిగి చెయ్యి వూపి రెండు అడుగులు వెనక్కి వేసి గేటు ముందుకివచ్చి ఆగిపోయ్యాడు.

ఎత్తైన ప్రహారీగోడలో చక్కని 'వ్యూ'లో పసుపురంగు బిల్డింగ్.... అందంగా ఆధునికంగా వుంది. తెల్లని చిన్న చిన్న పూలతో మాధవీలత గేటునిండా దట్టంగా అల్లుకుని సన్నటి పరిమళాలు విరజిమ్ముతోంది.

మోహన్ గుండె వేగం హెచ్చింది.

జేబులోంచి రుమాలు తీసి మొఖం మృదువుగా అద్దుకున్నాడు. పాకెట్ దువ్వెన తీసి

క్రాఫ్ సరిచేసుకున్నాడు. మునివ్రేళ్ళతో మీస కట్టుని దువ్వుకుంటూ ఒకసారి తన డ్రెస్‌కేసి చూసుకున్నాడు. పాముకుబుసం లాంటి ఖరీదయిన డ్రెస్‌లో "టక్" చేసి టైతో హుందాతనం వుట్టిపడుతోంది.

"నీకేంరా? హీరో పర్సనాలిటీ. లవ్లీ ఫేస్ కట్..." తరచూ వినవచ్చే ఫ్రెండ్స్ ప్రశంసలు జ్ఞాపకం వచ్చాయి.

ఆఫీసులో అందరూ మోహన్‌ని "హీరో" అని ప్రేమగా పిల్చుకుంటారు. అప్పుడప్పుడు కొందరు దగ్గిర ఫ్రెండ్సు అయితే కొంటెతనంగా కౌగలించుకుని "ముద్దులు" కూడా పెట్టేసుకుంటారు. ఆఫీసులో పనిచేసే కొందరు పెళ్ళికాని ఆడపిల్లలు అతణ్ని ఆకర్షించాలని తాపత్రయ పడటం కూడా కద్దు.

కాని.... అంతటి మోహన్ మనసు రచయిత్రి అచల మీద లగ్నం అయ్యింది.

"ప్రేమ!"

ఎంత చిత్రమైన పదం?

ఎప్పుడు ఎలా వస్తుందో తెలియదు ఎలా అంతరిస్తుందో తెలియదు. మనసుని షట్టివూపే బలమైన సమ్మోహనాస్త్రం ఈ ప్రేమ!

మోహన్ పెదవులు సన్నటి చిరునవ్వుతో విరిశాయి.

"తన అభిమాన ఆరాధ్య రచయిత్రిని చూడబోతున్నాను" అనుకుంటే అతని గుండె థ్రిల్లింగా పులకించింది. మనసంత ఒక విధమైన "మత్తు" ఆవరించింది.

చిన్నగా దగ్గి గొంతు సవరించుకుని గేటు తెరిచి లోపలికి ప్రవేశించాడు.

అంతే!

"భౌ.....వ్...." అంటూ సింహ గర్జనతో జూలుకుక్క ఒకటి పైకి ఎగబడింది.

మోహన్‌కి గుండె అదిరిపోయింది. భయంతో ఒక అడుగు వెనక్కి వెయ్యబోయి ఆగిపొయ్యాడు.

మొక్కలకి నీళ్ళు పెట్టి పాదులు చేస్తున్న ఒకామె చప్పున మెరుపులా చేతిలో ట్యాబ్ వదిలి కుక్క గొలుసు పట్టి లాగి "ఏయ్, నిమ్మీ" అంటూ అదిలించింది.

మోహన్ రుమాలతో నుదురు అద్దుకున్నాడు.

"ఎవరు కావాలండి?"

"........................"

కాని మోహన్‌కి వినిపించలేదు. కుక్క అరుపు తీవ్ర స్థాయిలో వుంది.

ఆమె గొలుసు మరింత గట్టిగాలాగి దగ్గర్లో వున్న స్తంభానికి కట్టేసింది. దాని తలపై చిన్నగా కొట్టి "ఏయ్ నిమ్మీ! చుప్‌రహో! మేరా దోస్త్." అంటూ కళ్ళు పెద్దవిగా చేసి బెదిరించింది.

అంతే!

కుక్క తోక ఆడిస్తూ నిశ్శబ్దం అయిపోయింది.


మోహన్‌కి పోయిన వూపిరి తిరిగి వచ్చింది.

కుక్క గారి డిసిప్లేన్‌కి ఆశ్చర్యం అనిపించింది.

ఆవిడ నవ్వుతూ బురద చేతులు బకెట్ నీళ్ళలో కడుక్కుని నిర్మలంగా అడిగింది.

"ఇప్పుడు చెప్పండి. ఎవరు కావాలి?"

"నేను.... నేను.... రచయిత్రి అచలగార్ని కల్సుకోవాలని వచ్చానండి."






గ్యారంటీ

ఎలక్ట్రికల్ వస్తువులమ్మే షాపుకెళ్ళాడు కామేష్.

"ఈ బల్బుకు ఎంతకాలం గ్యారంటీ ఇస్తారు?" అడిగాడు.

"మీరు స్విచ్ వేయనంతవరకూ..." చెప్పాడు షాపతను.

—విటీ (నేలకొండపలి)

ఒక్క క్షణం అత కేసి రెప్పవెయ్యకుండా చూసి.... "అలాగా! కాని ఆవిడ లేరండి." అంది ఇబ్బందిగా.

మోహన్‌కి తలపై పిడుగు పడినట్లు అయ్యింది. నిరాశతో క్రుంగుతూ ఆమె కేసి అయోమయంగా చూశాడు.

"లేరా?"

"అవునండి."

"ఎక్కడికి వెళ్ళారు? నేను వస్తున్నట్లు నాల్గు రోజుల క్రితమే ఉత్తరం రాశానే." అన్నాడు. అతనికి తెలియకుండానే గొంతులో సన్నని వేదన ధ్వనించింది.

"ఫ్రెండ్సుతో పదిహేను రోజుల క్రితమే కాశ్మీరు వెళ్ళారండి."

గాలితీసిన బెలూన్‌లా అయ్యాడు మోహన్. పొంగే పాలపై నీళ్ళు జల్లినట్లు అతని ఉత్సాహం అంత చప్పబడి పోయింది.

"ఐ సీ...." నిస్పృహగా చూశాడు

"............"

"తిరిగి ఎప్పుడు వస్తారండి?"

"తెలియదండి. వచ్చేనెల్లో వాళ్ళ అన్నయ్య కూతురు పెళ్ళి వుంది. వీలయితే అక్కడ్నించి అటే వెళతానని ఏ సంగతి ఉత్తరం రాస్తానని అన్నారండి. ఇంతవరకు ఉత్తరం అయితే రాలేదు. ఎక్కడ వున్నది కూడా సరిగా చెప్పలేను." సానుభూతిగా మోహన్ కేసి చూసింది ఆమె.

"................"

ఇంక మాటాడవలసిందేమి లేనట్లు కొద్ది



## మర్చిపోయారా?

"మీరునాకు పాతిక రూపాయలివ్వాలి మర్చిపోయారా?" అడిగాడు పానకాలు, పాపారావుని

"అయ్యో! అప్పుడేనా! ఇంకా కొంత కాలం గడువనివ్వండి...." అన్నాడు పాపారావు

—జి శాంతికుమార్ (మెదక్)

సేపు అలాగే వుండిపోయ్యాడు మోహన్. అంతదూరం నుంచి తను ఎంతో ఆశతో వచ్చాడు. ఆమెని కల్సుకోవాలని కాని ఇలా జరిగిందేమిటి? ఇప్పట్లో తను ఇంత దూరం రాగలడా? "ప్రేమ" అన్నది మనసుకి సంబంధించినది తన మనసులో మాట ఆమెకి చెప్పాలని ఎంత తాపత్రయ పడ్డాడు "ఫాన్"ని అంటూ ఉత్తరాలు రాసి ఇప్పుడు ప్రేమ-పెళ్ళి అనటం సభ్యత అనిపించుకోదు. అందుకే ఆమె 'మూడ్స్'ని బట్టి తన అభిప్రాయం నేరుగా వ్యక్తం చెయ్యాలి అనుకున్నాడు. ఉత్తరాల ద్వారా ఇటువంటి విషయాలు అంటే మిస్ అండర్ స్టాండింగ్ వచ్చే అవకాశం వుంది. అందాకా ఎంతో ఆలోచించి ఇంత దూరం వచ్చాడు. కాని ఇలా జరిగిందేమిటి?

వాడి సూర్య కిరణం తాకిన కలువమొగ్గలా క్షణంలో మోహన్ వదనం వాడిపోయింది.

మొక్కలకి నీళ్ళు పెడుతున్న ఆమెకి చాలా జాలి అనిపించింది.

స్తంభం వెనక్కి వున్న ఫ్రేమ్ కుర్చీ లాగి "కూర్చోండి" అంది నీళ్ళట్యూబ్ గులాబి గుబురుమీదకి మళ్ళించింది.

"మీరు ముందుగా ఉత్తరం రాయాల్సింది" అంది ఓదార్పుగా.

"నాల్గు రోజుల ముందే అందేలా వ్రాశానండి" ఆవిడ నవ్వింది.

"నాల్గు రోజులు కాదు పది పదిహేను రోజులు ముందు రాయాలి. ఈ పదిహేను రోజుల పోస్టూ ఆవిడ డెస్కులో పడివుంది"

"అలాగా? కాని నేను తలచని తలంపుగా ఆఫీసు పనిమీద బయలుదేరానండి" అన్నాడు.

"నిజమే అనుకోండి. కాని అచల అన్నలు, అక్కలు పక్క వూళ్ళల్లో వున్నారండి. అదీగాక తరచు సభలూ-సమావేశాలూ అంటూ వుంటాయి కదా? అచల బాదరబందీ లేని ఒంటరి మనిషి. ఎప్పుడంటే అప్పుడు బయటికి వెళుతూవుంటారు. నిజానికి ఆవిడ యింట్లో ఏ క్షణాన వుంటారో నాకే తెలియదు" అంది.

గిచ్చ పడ్డాడు మోహన్.

"ఇంతకీ మీరు ఆవిడకి ఏమవుతారండి"

ఆమె కొద్దిగా వైరాగ్యంతో నవ్వింది.

"ఏమీ కానండి. కొంచెం దూరపు బంధుత్వం ఏదో వుంది అనుకోండి. కాని చాలా రోజులుగా ఇక్కడే వుంటున్నాను. ఇంటిపని వంటపని అంతా చూసుకుంటాను. నా మంచి చెడు ఆవిడ చూస్తుంది. నాకు వేరే "నా" అన్నవారు ఎవరూ లేరండి. అచల తల్లితండ్రి కూడా ఇక్కడే వుంటారు మనవరాలి పెళ్ళి కుదిరిందని వెళ్ళారు"

"అలాగా? మీపేరు?"

"నా పేరు లక్ష్మి. ఇంతకీ మీ పేరు ఏమిటండి?"

"నా పేరు మోహన్. పూనాలో ఉద్యోగం చాలా కాలంగా నేను ఆవిడ అభిమాన్ని. పెన్ ఫ్రెండ్నికూడా. వచ్చి వెళ్ళానని చెప్పండి" కుర్చీలోంచి లేచాడు.

"అలాగే. తప్పకుండా చెప్తాను"

"వెళ్ళొస్తానండి"

"మంచిదండి."

మోహన్ గేట్ దాటి రోడ్డుమీదకి వచ్చేసరికి సంజెవెలుగు పూర్తిగా అంతరించి క్రమంగా చీకట్లు చిక్కబడుతున్నాయ్.

మోహన్ కి అతి నిస్సత్తువగా అనిపించింది. శరీరంలో రక్తానికి బదులు నీళ్ళు ప్రవహిస్తున్నాయేమో అన్నంత నిస్సత్తువ అణువు అణువునా ఆవరించింది. కళ్ళముందు పేరుకొంటున్న చీకట్లు అన్ని తన గుండెల్లోనే గూడు కడుతున్నాయేమో అన్నంత అశాంతి చెలరేగింది

"తను ఎంత ఆశపడి వచ్చాడు? కాని ఏమి జరిగింది? ప్రేమ-పెళ్ళి మాట అటుంచి అసలు కళ్ళతో కల్సుకునే అదృష్టమే కలుగ లేదు పోనీ.... రెండు రోజులు ఆగిపోదామన్నా ఎప్పుడు వస్తుందో తెలియదుట! ఓయబ్బ! చూడబోతే ప్రైమ్ మినిస్టర్ టూర్ ప్రోగ్రాం అయినా ఈవిడగారి టూర్ కంటె నయంగా అనిపిస్తోంది.


తెగ విసుక్కుంటూ దారంట ఖాళీగా పోతున్న ఆటో పిలిచి అసహనంగా ఎక్కి కూర్చున్నాడు.

గేటుకి రెండు చేతులూ ఆనించి ఆటో కన్ను మరుగు అయ్యేవరకూ అలాగే రెప్ప వెయ్యకుండా చూస్తూ వుండిపోయింది లక్ష్మి.

ఎంతో నిరాశతో నిస్పృహగా నడిచి వెళ్ళి పోతున్న అతణ్ని చూస్తే ఆమెకి చాలా జాలి అనిపించింది. కాని అంతలోనే అహం తలెత్తింది.

"రచయిత్రి అచల కావాలట! కళ్ళ ముందున్న ఈ లక్ష్మి పనికి రాదా? కనీసం వెనక్కి తిరిగి అయినా చూడలేదు?" ఈర్ష్య

బరువు — శ్రీవల్లి






లాంటి భావం ఏదో ఆమె హృదయంలో ముల్లులా కదిలింది.

నెమ్మదిగా గేటు బిగించి లోపలికి వచ్చింది. మనసంతా సన్నని వేదన.... నిండి పోయింది.

పడక గదిలోకి వచ్చి లైటు వేసింది

తెలని వెన్నెలలా ట్యూబ్‌లైట్ కాంతి గదంతా పరుచుకుంది.

నిలువుగా వున్న అద్దం ముందుకు వెళ్ళి తనని తాను పరిశీలనగా చూసుకుంది.

....బాగా పొట్టి. తారు డబ్బాలా నలుపు ఎత్తుపల్లాలు లేని పుల్లముక్కలాంటి శరీరం కుడికన్ను కొద్దిగా మెల్ల ముక్కు బాగా వంకర. ఆ మధ్య టైఫాడ్ వచ్చి జుట్టంతా తుప్పగాలిపోయినట్లు రాలిపోయింది. కొబ్బరి కాయ పీచులా నాలుగు రాగి వెంట్రుకలు మాత్రం మిగిలాయి:...ప్చ్!

"కాని.... అతడు.... మోహన్.... ఎంత అందంగా వున్నాడు? పేరుకి తగినట్లే సమ్మోహనంగా వున్నాడు? చెయ్యెత్తు నిలువుతో... అందమైన క్రాఫ్‌తో .. ఆపిల్ పండులా ఎర్రటి రంగుతో ఎంత అందంగా.... మత్తెక్కించేలా వున్నాడు? ఇంతటి అంద గాడు ప్రముఖ రచయిత్రి అచల అభిమాని! వాటె గేట్?"

కాని.... కాని... ఈ లక్ష్మే ఆ అచల అని తెలిస్తే?

నో....

"నో.... నెవ్వర్!" అంతరాత్మ గట్టిగా అరిచింది.

"అవును అలా జరగకూడదు. ఈ చేదు నిజం అతనికి ఎప్పటికీ తెలియకూడదు అతని వూహాసుందరి అలాగే వుండాలి. ఈ పేద లక్ష్మి హృదయం పగిలిపోయినా సరే.... అతని గుండెలోని అచల రూపం చెక్కు చెదర కూడదు. నిత్యం అతని మూగ ప్రేమ, ఆరాధన ఆ ప్రతిమకి అందాలి. చిరునవ్వుతో.. గ్లామరుతో ఆమె అతని గుండెలో నిలిచి పోవాలి. అప్పుడే ఈ లక్ష్మికి ... ఊహుఁ... కాదు.... అచలకి సంతృప్తి. హుఁ.... తన పేరు అచలా? కాదు. అసలు పేరు అచ్చ మాంబ కలం పేరు అచల. తలకి విగ్గు పెట్టి నల్లకళ్ళజోడు వేస్తుంది. కొంచెం ఫొటో జెనిక్ కావటంతో బొమ్మతో కొంచెం అందంగా కనపడుతుంది.

అందమైన మనసు ఇచ్చిన భగవంతుడు తనకి కోతి లాంటి.... ఊహూ... కాదు.... కొండముచ్చులాంటి రూపాన్ని ఇచ్చాడు. తన బ్రతుకుని కఠినంగా శపించాడు.



చూస్తోంది

"గురూ! సరళ నన్ను అంత ఇదిగా ఎందుకు చూస్తోంది? ఒకవేళ నన్ను ప్రేమిస్తోందేమో" అన్నాడు శ్రీధర్. శీనుతో.

"అలా కలలు కనకు మిత్రమా! ఆమె అలా చూస్తుందంటే నీలో ఏదో లోపం వుందన్నమాట" అన్నాడు శీను.

—కై. హేమసుందర్‌రావు (దొర్నకల్)

అచల గుండెలో దుఃఖం ఉప్పెనలా పొంగింది. మొటిమలతో నల్లగా... మోటు దేరివున్న ఆమె చెక్కిళ్ళమీద కన్నీరు చుక్కలు చుక్కలుగ జారి ధారలు కట్టింది.

చప్పున తన రెండు చేతుల్లోను ముఖం దాచుకుంది అచల.

ఎన్నో ప్రేమ కథల్ని అతి మధురంగా సుఖాంతం చేసేసింది రచయిత్రి అచల.

కాని....

తన ప్రేమకథని చేజేతులా దుఃఖాంతం చేసుకుంది. ఎందుకంటే ఏ కథకి ఏది సరిఅయిన ముగింపో ఆమెకి బాగా తెలుసు.

"బాహ్య సౌందర్యంకంటె ఆత్మ సౌంద ర్యం గొప్పది" అని కథల్లో డైలాగులు రాయ టానికి బాగుంటుంది కాని వాస్తవ జీవితంలో కంటికి విందు చేసూ హాయిని గొలిపే అందా నికివున్న ప్రాధాన్యత కనుపించని మనసుకి ఎక్కడిది? స్త్రీ అందానికి మగవాడు హారతి (పడతాడు.) అందుకే తన ప్రేమకథని దుఃఖాంతం చేసుకుంది అచ్చమాంబ! ✻